# పెద్ద కథ

ఇంకా సేపటికి నడిజామవుతుందనగా-

అప్పటికా గూడెంలో,

పసీ, అంతకంలోపు పసిగుడ్డుల్ని, రోగాల భోగాలలో మూలుగుతున్నవాళ్ళని, పరిటి మంచా లెక్కినవాళ్ళని, మ సంతకా, ముక్కా పినపోయిస్తే-ఎవరూ నిద్రపోవడం లేదు.

వెన్నెల, భవనాలమీద, సున్నపు గోడలమీద, పిండారబోసినట్టో, తగరం పారేసినట్టో, మరెట్టోవున్నా, ఆ గూడెంమీద మటుకు పల్చగా, పల్చని చీకటిలా వుంది. పేదవాడు చస్తున్న బ్రతుకులా వుంది. ఎతయిన చెట్లు, ఆ చెట్లనీడల్లో సజ్జగూళ్ళలా చుట్టుగుడిసెలు, మారపాకలు, పూరిపాకలు, గోడలు లేనివి, పడిపోయినవీ, తడికెలవీ, కప్పు కరువైనవీ - అనాగరిక వ్యవస్థ అవశేషాల్లా కనిపించే ఆ పరిసరాలలో చంద్రుడు తెల్లమొహం వేసిన 'రంగు మొహం'లా వున్నాడు.

గూడేనికి ఉత్తరంగా తుమ్మలదొంకకు పైగా, మున్సబు గారి బీళ్ళలో ఎడ్లను మేపుతున్న జీతగాళ్ళ "గాలిపాటలు"- పాలకంకులు తిన్న నక్కల ఊళల్లా విన్పిస్తున్నాయి. గుడిసెల్లోని వొకరిద్దరు పసిగందుల పాలగోల - మారాజుల గవిండి కుక్కల ఏడుపులా వుంది.

గూడెం మహా సందడిగా, పండుగ నాడులా (ముత్తేలమ్మవారికో, పోలేరమ్మ తల్లికో పెట్టుకునే రోజు) వుంది.

నిన్నటికీ. యివ్వాల్టికీ పంచాయితిలో పెద్ద మలుపొచ్చింది. వాదీ. ప్రతివాదిల్ని సముదాయించి. సఖ్యత చేయాలనుకొన్న పెద- కనకం బాలయ్య - ముందు చూపుతో ఏం చెయ్యబోయినా కులం- ముఖ్యంగా కోడెకారు ముందు- పరాసికం పాలయ్యేడు. పల్చనైపోయేడు. కాలికేస్తే మెడకీ. మెడకేస్తే వేలికీ లంకేస్తూ- వ్యవహారాన్ని ఎటూ సాగనీయకా, తెగనీయకా, అడ్డుపుల్లలేసేవాళ్ళు ఎక్కువయ్యేరు. చివరకు తన పెద్దరికే సున్నప్పబొట్టు పెట్టేదాకా మాటా మాటా సాగపేసేరు.

వ్యవహారానికి ఓడూ, గెలుపూ ఉన్నట్టే, పెద్దమనిషన్న వానికి — పట్టూ, విడుపూ ఉండాలి. ఆ తీరెరక్కుండా. మొన్న మొన్న గోసిగుడ్డొదిలిన కోడెకారు పోర్గాళ్ళు తలతిక్క మెలికలేస్తుంటే కనకం బాలయ్యకు పంచాయితి దరీ, దాపూ తోచింది కాదు.

ఇహిలా కుదర్దని వాదనగాండ్లను తెచ్చుకోవాలని వాదీ. ప్రతివాదులకూ చెప్పేడు నిన్న.

వాది—గుండు చాటమ్మ లింగిరి నుంచి బూరుగు సింగయ్యని పిలుచుకుంది. ప్రతివాది—గుండు చాటమ్మ కొడుకు— పోశాలు అవంరారం నుంచి కందుల బిచ్చాన్ని తెచ్చుకున్నాడు.

బూరుగు సింగయ్య లింగిరి గూడేనికి పెద్దే గాదు. ఆ పటె- మన గాల పరగణా మొత్తంలో పేరెల్లిన వాదనగాడు. కుల పంచాయతిలేగాదు. మా రాజుల పంచాయతిలల్లో-పొలాల గెట్లకాడా, యిళ్ళ భాగాల కాడా, ఉన్నోళ్ళ దురుసు తనంలో లేనోడి అప్పు ఎగనాంలో, నలుగురు కూచున్న చోటలా-అతను లేనిదే పని నడవదు. పంచాయతిలకీ, మనువూం. మారుమనువూం, విడాకులకు అత నుండక తప్పదు. ఒ వొక మాట-ఆ మాట 'రామబాణం'లా వదిలేసి వ్యవహారాన్ని మొత్తంగా చుట్టచుట్టి లంకాదహనంలా



# దాహం

జాతశ్రీ

చేస్తాడు. నల్లకోట్లు సయితం తెల్లబోయే వాదనగాడు. అతగాడికి సారా లేకపోయినా, బాధ లేదుగాని గంజాయి దమ్ము లేనిదే పొద్దు గూకదూ, తెల్లారదు ఒక్క-గంజాయి పింజ కోసం- ఆతను మనువులు చేసేడు. విడగొట్టేడు. అతని స్వభావంలో- ప్రపంచంలో దురుసుతనమంటూ లేదు. మానవ దృష్టిలోనే దురుసుతనం ఉంది.

ఇహ- కందుల బిచ్చం- అవురారం గూడేనికి పెద్దకాదుగాని, తల గుడ్డలాటివాడు. ఆ పక్క- అంజెనాపురం. మఠంపల్లి పెడీడు. మటపల్లిదాకా అతగాడు తీర్చని తగువు లేదు. పంచాయతీ తీరులో ముత్తైవంత పౌరవచ్చాన్ని టక్కున పట్టేసి, వ్యవహారాన్ని ఆరునొక్క- గిరికీలు కొట్టించే జగజ్జెట్టి. రంగంలో దిగాలేగాని, దిగితే- అది ఆధునిక నాటకరంగంలా తోచాల్సిందే.

అయినా సరే—అతన్ని పిలుచుకునేందుకు ఏ కులపోడూ ధైర్యం చేయడు. పంచాయితిలో దిగేముందూ ఓ బుర్ర

కాయి గుడంబ. అయ్యేక మరిరెండూ యిచ్చి కోవాలి. పంచాయతి పొడుగూతా రేపలె పావా కందించాలి. కాస్తా నీసు కూర గనక తగిలితే—బ్రహ్మాండంగా వాదించడం—అతని ప్రత్యేకత.

ఆ పరగణాలో పేరెల్లిన యీ వాదన గాళ్ళిద్దరూ—ఒక ముసలి తల్లీ—కొడుకుల తగువులో తల దూర్చే సరికి గూడెంలో గోచిపాత పెట్టుకున్నోడికలా ఎన్నడూ రాని ఉషారొచ్చింది. మారాజులు సయితం వ్యవహారం తీరు వినేందుకు వచ్చేరు.

ఓపిక వున్నోడు ఉషారుతో. లేనివాడు గొణుక్కుంటో. కర్రపోటుతో. మూలుగుతో. ఒక్కొక్కరే ముత్తేలమ్మ గుడి దగ్గర గుమికూడ సాగేరు. పొగాకు దుంపలు నములుతో. కాలుస్తో కొందరు- వళ్ళు తీపులు. కళ్ళ మంటలు, కళ్ళ కలకలు, దగ్గు, పోటు-శ్రమ జీవనంలో దాపురించే ఎప్పుడూ వుండె రోగాలో కొందరు- రోజులు గాని రోజుల్లో-తలా తోకా లేని పంచాయతికి విసుక్కుంటో కొందరు-అక్కడక్కడా గుంపులు గుంపులుగా చేరి, కూళ్ళని గురించీ. కళ్ళాల గురించీ. ఊడ్పుల గురించీ. పరిగెల గురించీ.దొరల గురించీ పోకదల బుద్ధుల్ని గురించీ. దేవుళ్ళ మహత్యాలగురించీ-విచిత్రాలు ముచ్చటించుకొంటున్నారు.

కోడెకాయి పోరగాళ్ళు ఆ పక్క- మర్రెంకడి వాకిట్లో బలిగుడు ఆడసాగేరు. మతం పంతులు వాకిటో పడుచుపోరు - ఆ మధ్య మగతనం లేదని మొగుడితో కాపరానికిపోని తౌటి పడుచుదాని లోగుట్టు గుటుగా చెప్పుకొని పగలబడి నవ్వుకుంటున్నారు. బాలకారు గూడెం గొందుల్లో, సందుల్లో- పందుల్లా పరిగెడుతూ- దాగుడు మూతలాడుకొంటున్నారు. గంపకమ్మోరి జీతగాళ్ల దొరసాను పెట్టిన 'సందాకవళం' నిగువులో అక్కడున్న పెద్ద రోలురాయిని పొర్లించేందుకు తాజిమాలుబీడీకట్ట పందెం కడుతున్నారు. రయిక విడిచిన అయిదారుగురు ముసలమ్మలు గుండు చాటమ్మ కత లోంచి-కోడళ్ళ మాయదారి బుద్ధుల్ని ఆడిపోసు కుంటున్నారు. నిద్ర పట్టని ఓ గజ్జి కుక్క జనం మధ్య తిరుగుతూ, జనంచేత తన్నులూ. తిటూ తింటూ అక్కడే తారాడుతూంది

అసలు రావల్సిన వాళ్ళు తప్ప.ఉత్తుత్తి వాళ్ళంతా వచ్చేరు.

ముత్తేలమ్మ గుడి నలుపక్కలా—నాలుగడుగుల ఎత్తులో మూడడుగుల వెడల్పున మట్టి అరుగు వుంది అరుగు నిండా ముతకా ముక్కా చేరేరు. గుడికి పడమరగా—ఆరేళ్ళనాడు గాలివానకు పడిపోయిన రావి మొద్దు మీద కూచొన్న పెద్దోళ్ళు—సగటోళ్ళకంటే ముత్తెవంత మేలు. మేలంటే—కులానికీ, గుణానికీ కాదు. వ్యవహారాని కంతకంటే కాదు. తిండికి మేలు అంటే-వాళ్ళకి గుమ్మలూ గరిసెలూ ఉన్నాయని కాదు. ఉన్న నలుగురూ కూలికి పోగల సత్తావున్న వాళ్ళుగా పున. కారం మెతుకులో ఉప్పిడివో,నప్పిడివో, రెండు పూటలా తింటారు. అదీగాక -ఆ యింటి పేరటోళ్ళు గుడంబ తాగరు. పెద ముసులోడు బూరయ్యకు నాలుగేళ్ళ కింద- దేవర పూనింది. అప్పట్నుంచీ ఆ యింట్లో, ఆ గూడెంలో నే, ఎవరికేం జరిగినా- బూరయ్యకు సాంబ్రాణి. పసుపు పొగేసి. కొబ్బరి నీళ్ళతో తల తడిపితే- దేవర పలకసాగింది. శనిదేవరేమూల నుందో. ఎందు కుందో పలికేది. దేవరుంది కాబట్టి ఆ యింటి పేరటోళ్ళు-తాగరు. తాగుడుఖర్చు లేనందున తిండితిప్పలు తప్పింది.

— ముత్తేలమ్మ గుడిసె దేవర కాదు. గూడెం దేవర. ఎవరింటి దేవర వాళ్ళకుంటుంది. ఎడాదికోమారు దొరల కోళ్లా లన్నీ కుప్పేసి. కూర్పులయ్యేక- గూడెం ముత్తేలమ్మకు పెట్టుకొంటారు. ఏడాది పొడుగుతా ఉపాసమున్నోడయినా ఆ రోజు పులగం వొండుకొంటారు. ఒక్క- అరికాయ గుడంబన్న తాగక మానడు. తాగకపోతే పండుగ చెయ్యనట్టే లెక్క.

పెళ్ళిళ్లయినా. మారు పెళ్ళిళ్లయినా. పురుళ్ళయినా. పున్నేలయినా, కడుపులయినా, పోయినా, ఆడ పిల్లల్ని మొగుళ్ల తోలకెళ్ళే ముందూ. కోడళ్ళు కాపరాని కొచ్చే ముందూ. జీతగాళ్ళు ఎరువాకనాడూ ముసలీ, ముతకా ఊడ్పులకీ, పరిగెలకీ వెళ్ళేముందూ. తూరుపు కూళ్ళకి వెళ్ళే ముందూ, దూడ కట్టినా, గేదె యీనినా. జనం ఎవరికి వారు ముత్తేలమ్మకు పెట్టుకుంటారు. ఉన్నవాడు కోడినెత్తురుతోటో లేనోడు కూసింత బెలవో పెడాడు.

ఏ పంచాయతిగానీ. ప్రమాణం గానీ. ముత్తేలమ్మ ముందు జరగడం రివాజు. ముద్దాయిల ఫిర్యాదులుగానీ. వాదనలుగానీ. మరేవయినా గానీ, దేవర మీద వొట్టేసి మరీ చెప్పాలి. మాటనే ముందూ, వినె ముందూ ఎవారం పొడుగూతా ముత్తేలమ్మ సాక్షి :

"ఇంకెప్పుడనె కూకునేది ;" కాపోరి మిరపతోటకు మోట కటేందుకు తొలి కోడి కూతకే వెళ్ళాల్సివున్న సద్దుల బాలిగాడు చిరాకుతో అన్నాడు.


"ఓరారి……సద్దులోడ, కాతె తాల్లాద్దా ? ఇదేవన్న పప్పన్నవను కుంటివేట్రా ?" పళ్ళూడినా కీళ్ళలో. కళ్ళలో బలం తగ్గని తడికల దిబ్బయ్య నవ్వుతో అన్నాడు.

"ఏందో, యెవవలు……ఎవారవంటే పడి సత్తరు. సారబొట్లు దొరుకుద్దనేమో…. తనకు తానే చెప్పుకొన్నట్లుగా రెక్క సాయలుతో అన్నాడు పెంటపోగుల తిరపాలు.

పెంటపోగులతిరపాలుకు కాస్తచెవుడు. రెక్క సాయిలు చెప్పిన దానికి పెద్దగా నవ్వేడు.

ఆ నవ్వుకు అర్థం తోచని రెక్క సాయలు "ఓర్నీ సెవిటి మాలోకం గూల." అనుకొన్నాడు.

గుమకోళ్ళు నెత్తిమీది కొచ్చేయి. చంద్రుడు చాలా కిందకు వంగిపోయాడు. దాపులోని తుమ్మ చెట్లపై కీచురాళ్ల, రొద. వాకిళ్ళలోని బురదగుంటల్లోని దోమల






సంగీతం—ఆ ఉత్పత్తి జీవుల అలజడికీ. ఆవేదనకీ. సంకేతాలుగా వున్నాయి.

కుల పెద్ద లింకా రాలేదు. వాదన గాళ్ళూ రాలేదు. వాదీ ప్రతివాదుల చప్పిడి లేదు.

వచ్చినవాళ్ళు పోవడానికి ముఖం చూపుతున్నారు.

"అస్లీ పంచేయతి ఎందుకు బావా?" అన్నాడు బయ్యాన లింగన.

"ఎవ్వడా కూసింది?" జూపుడి పెద్దయ్య.

"నీకెందుకసె. నిన్నడిగిన్నా? సేసిన్నా?"

అవతల జూపుడి పెదయ్య లేచేడు గాని. పెద్ద కనకం బాలయ్య రావడం కనిపించి టక్కున నోరు మూసుకొన్నాడు.

* * *

చెప్పుకోడానికేం—

నాలికకు నరం ఉండి చావలేదు గనుక ఎవడి బుద్ధికి తోచింది వాడు. వెనకా ముంగల గమనించుకోకుండానే చెప్పుకొంటాడు. వినేవాడుండాలేగాని. కొండంతని గోరంతా. గోరంతని గుట్టంతా ఎట్టయినా చెప్పుకొస్తాడు.

దాని మానానికి దాన్నొదిలేస్తే—

పెద్దమనిషిలా చెప్పుకోవాల్నొస్తే. యీ తగువు మా గొప్పదేంగాదు. కడుపు కక్కుర్తిది. గనుక కడుపు నిండనివాళ్ళకు తగువులు రావడం పెదఅబ్బురవేంవీం గాదు. అయినా తల్లీ కొడుకులు తగువన్నాక అది పంచాయెతిలా పెడితే పస వుండి చావదు. యివాళ తిట్టుకొన్నా. కొట్టుకొన్నా. మట్టిగొట్టుకొన్నా. రేపు వాళ్ళు తల్లీ కొడుకులు కాకపోరు. అలిగికూచుండీపోరు. తల్లికేవయినా అయితే కొడుకూ. కొడుక్కేవొచ్చినా తల్లీ. ఉలక్కుండా. పలక్కుండా వుండిపోరు.

అలా అయితే — యీ పెద్దకీ. పంచాయెతీదార్లకీ వాదనగాళ్ళకీ బుద్దేడ లేదు? ఇంత లోకం చూసేక. తగువంటేదో గుణించుకోకుండానె. యీ పనుల రోజుల్లో కులాన్ని కూచుండబెట్టారాంటే— అదీగాదు.

మనిషన్నాక కోపాలుంటాయి తాపాలుంటాయి. కసీ. కోరికా వుంటుంది. బుద్ధి (వొక మోతాదు మించినా. తగినా మొత్తం మీద) వుంటుంది ఛీ ఎవిటీ?. ఎందుకివన్నీ?.... ఏవిజన్మ?.... అనుకుంటె అర్థం లేదు కడుపు ఉంది కాబటి. పైగా అది పుడుతూనే ఆకలి రోగంతో పుట్టింది కాబట్టి. పైవన్నీ ఉంటాయి. ఉండొచ్చు. మనిషికాక్కక మానులకుంటాయా?

ఉన్నప్పుడు తగువాడడం తప్పేంగాదు. తిట్టుకోవడం ఘోరవూ కాదు. కొట్టుకోవడం నేరవూ గాదు

మరేది తప్పు?

తప్పుకాదని బలం జులుంతో తగువాడటం తప్పు. నోటికి పట్టని (కూడని) నిషేధించబడిన మాటలతో తిట్టుకోవడం ఘోరం. వచ్చే ప్రాణం. పొయ్యే ప్రాణం చూడకుండా కొట్టుకోవడం గొప్పనేరం. అయిన్దానికీ, కాన్దానికీ కయ్యంరేపుకోవడం మొదలుపెడితే. యిహ దాని కంతేముంది అయిన వాడ్నీ. కాని వాడ్నీ కలిపేసి తిడుతుంటే వినే వానికి చీమూ. నెత్తురూ లేవు గనుకా? బలం జులుంలో చేతులు పారేసుకుంటే చూస్తూ ఊరుకోడానికి. కులానికి కట్టడీ కరుణా లేకపోతే గదా!

ఆ మాటకొస్తే—

పెద కనకం బాలయ్య యీ తల్లీ కొడుకుల తగువు తతంగం ఆర్రోజుల ముందే మురక జూసేడు. మురకే జూశాడు గాని. కన్నెత్తిచూసిన పాపాన పోలేదు. నోరు చేసుకోనూలేదు

"కూలి ముండా కొడుకు.... ఆడే సర్దేసుకుంటడులే. మజ్జిన కులం ఏలుపెడితే అదో దండగ ఖర్చు" అనుకొన్నాడు.

పెద్దమనిషి- బతుకుని (ఓటి పేదల) అరిటాకులా గుణించుకొన్నాడు గావున. అతనలా అనుకోనూగలడు, సంభాలించుకోనూగలడు.

కాని కులమంటే పెద్ద వొక్కడే కాదుగదా? ఒకడికి పుట్టిన సంతూ కాదు గదా! ఆ తగువెనా. వొకటీ రెండు దినాలు రాజుకొని. ఆరిపోతే ఎవడూ పట్టించుకోకపోవును గని. ఆర్నాళ్ళగా గూడెం నడిబొడ్డులోని గుడిసె నుంచి కొరివిలా రాజుకొనె నిప్పును పటించుకోకుండా వుండానికి కులం కాకపోతేగదా! కట్టడి లేకుంటే గదా! దొరల సెవుల బడితే మారాజులు చెప్పచ్చుక బాదరూ?

"ఏందే. బాలయ్యన్నా.... గూడెంల ఏవేవి జరుగుతుందో ఎక్కలేనట్టుగుందేవే నీ యవ్వ....కుల వుంది తగువు లిస్తానికా? తీర్సటానికా?.... ముందిది తేల్సవే...." మూన్నాళ్ళగా సప్పిడి మెతుకులు తిని. నోరు సయి తప్పిన కనకం బాలయ్య వొర్రింటికాడ. కొత్త కొరివికారం అడక్కొచ్చుకుండా వని సందేళ వెలుతుంటే. నిలేసి మరీ అడిగేడు జున్నెంకడు

కనకం బాలయ్య కొంతసేపు వెనుక పాటున దెబ్బతిన్న పిట్టపిల్లలా రెపరెపలాడేడు. ఆ వెనుక పుంజుపిల్లలా చూసేడు. తన ఆరునొక్క పదుల బతుకులో నాలుగు పదులుగా పెద్ద పెత్తనం నెరపుకుంటూ వొసున్నాడుగని. తనని వేలుపెట్టి చూపినోడు ఆ పరగణాలోనే లేడు. ఎన్నో మనువులు. మారు మనువులు చేసేడు. తగువులు తీర్చేడు. పంచాయతిల్లో సెభాసనిపించుకొన్నాడు. అంతటి తనని నిలేసి. తను - తన నడిపి కొడుక్కి మనువు చేసినాక కూడా సరిగ్గా గోసి గుద్దెరగని పోర్గాడు- జున్నెంకడు అడగడం. మంచేగానీ. చెడ్డగానీ. అసలా అడగడమే బాలేదు.

నెమ్మదిపై తేరుకొని "నోర్జార్రకా ఎంకా....నాకాపాటి తెల్వకనె వున్నాన్రా?

కూర్రోజుల అయిన్దానికీ, కాన్దానికీ కులాన్ని కూసోబెడితే నువ్వొర్రా సద్దేసేది? పనుల రోజుల మిసం పంచాయెతి పెట్టకుంటుంటే దొరబాబులూరుకుంట్రారా? .. మారాజుల పనొదిలెట్టి మన ఎవారాలు తీర్సుకుంటుంటుం దారొట్రా, ఎప్పా....

నిన్న గాక మొన్న గోసిగుడ్డెరిగి నోడ్వి. పెద్దా సిన్నా సూపు కాస్టం లేదేట్రా?" కాస్తా గట్టిగానే అన్నాడు కనకం బాలయ్య.

జున్నెంకడికి మాటలు దొరికేయి కాదు'

జున్నెంకడు మాట్లాదేప్పుడే తన మార పాకలోంచి బయటికొచ్చిన క్రిస్పాకు— చీను చింతచెట్టు నీడలో నిలుచున్నాడు. నీడలోంచి యీవలకొస్తూ. "ఏంది బాలయమావోఁ....నీయ్యవ్వ .... బుశఁ వొడ్లు తిని నాలిక సయితప్పినట్టు. మతీ తప్పినాదె? నీ తల్మొండమొయ్య.. కూల్రోజుల నెవంల కట్టడి కిట్టల కలిపేత్తవేటి?.. గియ్యాల మానెడు తాలొడ్ల కాసెపద్తె రేపెవారం ఏ వరస తిపుగుద్దో కాత్తె సువ్వే పారజూస్కో! యియ్యాల్టిత తెల్లారిపోతే అది.... అవ్వ.... దీన్సిగతలగ.... తల మాస్నాడది. నడిబజాన్న సెంగులిడ్సి "ఎవుడాడు సెప్పేది రమ్మన"వఁని సవాలేత్తుంటే మావంతా వుందెందుకే?.... ఆహాఁ! నాకెర్కలె.... యీ గూడెంలొ దాన్నసలొడ్డే మొగోడెవుడూ లేడాంట?" అన్నాడు మనిషికి మించిన విసురులో.

క్రిస్పాకు మాటలతో జున్నెంకడికి ఊతం చిక్కింది. తాను కూచున్న రాలి మీంచి లేచి. తుపుక్కున ఊసి "గద్రా ఎవారం. నానంతే సులకన సేత్తరుగానీ. కూలిముండ. గాలిముండ. బోడిముండ. అని తాలివిఁ సెయ్య బట్టేగా-యియ్యాలది గుడిసెక్కి గుర్రుమంటూంది. యిదేందో తేల్వకుంటేసొకంలేదాత్మవాఁ...." అన్నాడు.

కనకం బాలయ్య కుడితినిబడ్డ ఎలక మాదిరికొట్టుకొన్నాడు. "ఈళ్ల మాటలింటే ఆ బక్కముండా కొడుక్కి ఉరేసోడ్నన్న యిత. కులం తలో గిలాసడు తాగితేతాగుత రేవోఁ గని. గా అప్పు మిత్తన్నా సెల్లుబడి కాక ఆడు సతడు."లోలో అనుకొని జున్నెంకడి బజం నిమురుతూ. గుబులుగా వోనవ్వునవ్వి. "ఉరే యెంకా మాటంటాల్కి సంబరఁవసుకున్నావేట్రా? ఆ మాతరం నాకెర్కలేదేటి? పెద్దమడ్సనోడు ఎవారాన్ని పాటికిపదిమార్లు ఎనకాముంగల పారజూడాల్రా! సూసిసూడ్నట్టు సూడాల. ఒప్పుడు నువ్ సెప్పినట్టు ఆడ్ని కులం ముంగల కూసేత్తవెఁ అన్కో! ఏవఁయిదో సెప్పరా?.... ఆడి కూలి పోద్దా? ఆడి పెళ్ళాం కూలిపోద్దా?.... ముసల్లి— ఆడితల్లి పక్కెక్కి మానుకుంటదా?.... గదట్టుంచు. కూలి పోంగ కులం కర్సోటా? పైపెచ్చు పదో పరకో తప్పెయ్యక పొదలవుఁగా!.... అట్నా-ఆడ్నోన్నె. యీడ్నోన్నె పోదన కోసం తెచ్చుకోవాలన్నా? అదో పైదండగా గియ్యన్నీ లెక్కేస్నూన్రా".... సూస్నవా? గద ట్టుంచు. నువ్వన్నట్టు కులాన్నె తీస్కో! గీ నాల్రోజులు నాల్గు మాన్కలెన్కెత్తెనే గద... ఎండల్ల ఆ సెనకాయ కూలికి తోడుండేది? గాబతుకుదెరువొదిల్పెట్టిపంచాయతీకి రాంర్డా. అని కులాన్నేట్టరా పిల్సేది? అస్సలోన్నెట్టుత్రా?దా? ఒక్కపూట పనెగొడితే. గా పూట పరిగడుపు నుండే బతుకులా మనయి. గది పార జూసి. నసుగుతున్నా గాని. ఎవారం తీరెరక్కా. దానినోరెరక్కా కాద్రా?" అని ఆగేడు కనకంబాలయ్య.

క్రిస్పాకు కాస్తాపెడసరంమనిషి. వాడి తలబొచ్చు గద్ద బొచ్చులా ఎర్రగా, పంది బొచ్చులా నిక్కబొడిచి వుంటుంది. బుద్ధీ అంతే. ఎంత చెప్పినా వాడి పుర్రెకి ఎక్కదు. టక్కున "మావాఁ....గది నువ్వన్నవ్! నాకు నచ్చింది ఎంకడికి సుత నచ్చిందనుకో....అనుకో.... గాని. కులం లుంది మావేఁనా?.... వొందగడప.... .... ఎంత లేవన్నా గ డపకి ద్దర్ని సూస్కో! ఆళ్ళందరినోళ్ళు మూయిత్తేలేదేం వుంది? నువ్వేవోఁ పెద్దమడ్సి తీరాన్నాలో సిత్తుండావ్? ఆ తెగిందేవోఁ గిదే సందని. బజాన్నెకిక్కి అడవఁయిన కూతలొదుల్తుందాయి! ఏం సేత్తవో నువ్వే సెప్పు." అన్నాడు గుక్క తిప్పకోకుండా.

క్రిస్పాకు ఆగడంతోనే జున్నెంకడు- "గదీ వరస.... దొరెవురన్న.... అహాఁ! రారనుకో.... వొకేలొత్తె.... ఆరి సెప్పుల గన్క. ఆ బోడిముండ కూతలే పడ్డయన్నా అప్పుడెవుర్నా తరో సెప్పవే!.... దాన్ని నన్నూ గాదే. నిన్ను— పెద్ద నూత్తరు." అన్నాడు.

కనకం బాలయ్య వీపున పురుగేదో తోచినటుగా. ఎడమ చేతో గోక్కుంటూ. "ఎదవ.... దొబ్బాతరని సిగ్గేత్తంద్రా దానీకు. మారాజులూత్తరని. కూలెగ్గొటి. కులాన్ని కూసోమందావేట్రా? మాన్లే.... నన్నే ఊత్తరు. కానియ్" అన్నాడు.

"గంతేంటప్గాని, కులాన్ని కూకుండ బెట్టనంటవ్?" క్రిస్పాకు.

"గట్టన్నాన్కి నాదీ నాలికేరా. తాటిపట్టెం గాదు. ఉరేయ్. గీ భూఁవీద పెద్ద నానేగాద్రా....శానా మందుంర్డు. కులాన తగువులు తీర్పటఁకే గాద్రా నా పని. బతుకులు సుత ఆలోసించాల. ఎవుర్నే పొత్తాలోన్నె. ఎట్టొత్తాలోన్నె ఎరక సెపుతున్నారేంట్రా? కొత్తె యీ కూల్రోజులు గానియ్ ఆ యెనక పిలిసే దొరా వుండడు. పేగు నిండే దారీ వుండదు. జనం సుత

మా ఖాతాదారులకు, మిత్రులకు శ్రేయోభిలాషులకు, అందరికీ దీపావళి శుభాకాంక్షలు!









గుడిసెపట్టుకుంట్రు." అన్నాడు కనకం బాలయ్య.

జున్నెంకడు కస్సుమందు కొన్నాడు. "అదేం కుదర్దు. యీ కూల్లయినాక మా గుంపోళ్ళం నందికొండ కాలవ త్రియ్య పోతన్నాం."

కనకం బాలయ్యకి చిర్రెత్తుకొచ్చింది. "ఎళ్ళసె. నువ్వెత్తె నీ పెగు నిండుది గాని. కులానికేం వొరుగుద్ది! ఉన్నోడే కూసుంటాడు. కూసునోడే అనుబగిత్తడు" అని, మరక్కడ నిలువకుండా దాటిపోయేడు.

ఆ సమయానికి దాటుకోనెతే దాటుకొన్నాడుగాని. ఆ రాత్రి కనకం బాలయ్య కునుకు సరిగా తియ్యలేదు.

తాను తీసుకొన్న నిరయం సమయానుకూలంగా న్యాయమైనా, ముందు ముందు కలిగే చిక్కులన్నీ ఆలోచించుకొన్నాడు. కుల కట్టడిలో పోటీలొస్తాయి. ఎవారంలో పొరపొచ్చాలొస్తాయి. ఒకడ్ని కూలేసి. యింకోడ్ని తాలివి సేత్తే. ఏ కులపోడూ వొప్పుకోడు. కూలనీ, నాలనీ ఎవారాన్ని దాటేత్తే పచ్చపాతమంటారు. అనుకొన్నాక—మరునాడు కప్పరకప్పర చీకటుండగనే, కనకం బాలయ్య ఊరి బయటికెళ్ళొచ్చి. పలగపుల్ల నోట్లేసుకొని, దాసరప్పడ్ని పిలిపించేడు.

"ఓరారప్ప! ఆర్నాళ్ళనుంచి ఎంత తాలివి సూపియ్యాల్నో అంతా సూయించిన. యింగ నావొల్లగాదు. గియ్యాల మాపిటేల కులం కూకొని. ఆ గుండోళ్ళ తగువేదో పైసలనిపించాల. జనం పొలాల బడక ముందే ఎల్లి సెప్రా.... గుడిసెగుడిసెకీ. మడ్సి బీరుబోకుండా సెప్పిరా. ఎర్కయిందా?" అని చెప్పేడు.

దాసరప్పడు మాపిటికి సారదొట్టు దొరుకుద్దనో. మరేమో కుషీగా నవ్వుకుంటూ పోయేడు.

*   *   *

"జెనమొచ్చినార్రా?" కనకం బాలయ్య వచ్చీ రావడంతోనే ఎవర్నీ కాకుండా అడిగేడు.

ఎవరూ బదులివ్వకముందే. అల్లంత దూరంలో నిలబడి. బాయిగడ్డన కూకొన్న సదుల బారిగాడి చెల్లెలుతో పరాచికాలాడ్తున్న వీరిగాడిని కేకేసి. గుండు చాటమ్మనీ. పోగాల్లాడినీ తోలకరమ్మని పురమాయించేడు.

వీరిగాడు లోలోగొణుక్కున్నాడు. పైకి తలూపేడు. పట్టుగర్ర నేల బాదుకుంటూ వెళ్ళిపోయేడు.

"అబ్బో. శాన రేతిరయిందే. తొరగ్గా పాల...." అని తనకు తానే పెద్దగా చెప్పుకొని. ముత్తేలమ్మ అరుగు దగ్గర నల్లరాయికి వీపు నానించి కూచున్నాడు

దూర దూరంలో గుంపులై, ముచ్చటించుకుంటున్న వాళ్ళందరూ ముచ్చట్లాపేసి గుడి దగ్గరగా కూచుండసాగేరు. బాలకాపుని ఆ వంకల లేకుండా గదిమేడు లింగన.

వెన్నెల మరీ పల్చగా వుంది. పెద్ద పిట్టొకటి వికారంగా, భయంకరంగా అరవసాగింది.

"ఓరారి పోర్గాల్లారా, ఎల్లగొటండ్రా దాన్ని. దీనమ్మండ మొయ్య. అగరిత్తె కీడు." అన్నాడు ఎరమాల కుంటెయ్య.

కనీసం- పిట్ట అరుపువల్లనైనా తమ అస్తిత్వాన్ని గుర్తించినందుకు పిల్లలు సంతోషంతో కేకలేస్తూ ఆ పిట్టవున్న చెటుకేసి పరుగుతీసేరు.

"యింతాలిసెంగానే, ఎవారం సురువు జేసేది? జరుంటే జీతగాళ్ళు ఎటిపోతరు గద" సదుల బారిగాడు అన్నాడు.

"తార్రా మా సెప్పొచ్చినవ్. నీయవ్వ పెతోడు సెప్పోవోడేనాయె! మారాజులు మంచాలెక్కేళ గూడెం జేర్రు గద్రా జెనం? ఆ తెచ్చుకున్నయి కాత్తె దంచుకోవాల్నా, గటగాకసుకోవాల్నా, గంతంత కారంముద్ద నూరుకోవాల్నా? మనకేమన్న గుమ్మళ్లన్నాయిరా, దొరల్లాగ పొద్దెక్క ముందే గొంతుల పొస్కోని లొంగోటానికి?" చిరాకుగా అన్నాడు కనకం బాలయ్య.

తూరుబ్బాటనుంచి గుండు పోశాలూ. ఆ వెనుక అతని వాదనగాడు కందుల బిచ్చం వచ్చేరు.

కందుల బిచ్చం కనకం బాలయ్య కోసం చూసేడు.

"ఏమిరన్న. బాగున్నవ. పిలగాళ్ళు?" కూచొన్నచోటునుంచే అన్నాడు కనకం బాలయ్య.

"ఇటు రారాదా?" అని, తనే అటు నడిచేడు కందుల బిచ్చం.

"ఈ ఏడు కోతలికి, మీ గూడెం ఎటు పోయింద్రన్న-?" ఎవరో

"ఏం పొయ్యేట్టుంద్రా కాలం?.... పొరుగూరు పోయెడు కూలికంటే ఉండూరు గిద్ద కూలి మేల్రన్న!"

"ఆ పగడాల పోర్ది కాపరానికి పోతందానె?" యింకెవరో.

"దాన్నమ్మండ మొయ్య. తగువు తీర్చలేక మాకొత్తాంది సావు. నాల్నాళ్ళు పోతది.... మళ్ళా మెలక. ఆడేమో— నా పెళ్ళాం మావో*....అది లేకుంటే నాన్సత్త మావో"— అని సతాయింపు."

"ఏం బుట్టిందా దానికి?"


"తెగిడ్చింది ఎవుడు సెత్తడు. జనం అనుకోటం మటుకు దాని కెవుడో జతగాకుండని. పాప్పున్నెం ఆ ముత్తేలమ్మకెర్క."


గుండు చాటమ్మ, దానెనక బూరుగు సింగన్న వొస్తుంటే జనం మాటాపి. అటు మాసేరు.

బూరుగు సింగన్న "బాగున్నార్రా" అంటూ జనంలోకి దూసుకొచ్చేడు.

"సాగనియ్యన్న, యియ్యాలకే నడిజాం దాటింది."

"తాలసె. సుట్ట కుతారాల్నా, వొద్దా?" బూరుగు సింగన్న అని. చుట్ట పీల్చి. "యిదినార్రా. మా వూళ్ళె కోమటేలాద్రి లేదూ?...."






"ఎవురా.... ఎడం సేతికి ఆరేళ్ళున్నాయనా?"

"ఆఁ....ఆఁ.... ఆయనే్న, మొన్న పోసింసెర్ల పోలీసోళ్ళు పట్టకపోయిర్రను గా౽దా?...." అన్నాడు బూరుగు సింగన్న.

"ఎంది కత?" కనకం బాలయ్య.

"ఏవుంది....సారా బెల్లవమ్మతుంటే.. నీయ్యవ్వ....ఆరింట పాతికపుట్ల దాకుందనె బెల్లం. పోలీస్దొర ఎయ్యిరూపాయలిత్తనన్న యిడెట్టలె" అన్నాడు బూరుగు సింగన్న.

"నీ తలుమ్మండమొయ్య.... మా బాగయింది. అబ్బో. ఆయనా....నో లెడు సద్దులు తీసకెళ్తె సిటుకు. సిటుకున సెర్గి గిద్దెకాడికి తెత్తడు. ఆ కొల్చుడు పాగ్గాను. ఆడి సేతికి జెట్టపుట్ట. పుందిని ముంచి పెంచిండు గదు బొ౽ర" అన్నాడు సద్దుల బారిగాడు.

"గిప్పుదేవుం౽దా. బారిగా....ఎనక.... ఏదీ మా సద్సె తనాన.... కోవఁటేలా ౽దంటే పిటలు నిల్తాగి తొట్టు. ఆరి పెద్ద బిడ్డ బుడేసాబు పనవఁద్నేసుకొని ఉడాయించేక, మడ్సి కాత్తె నలిగిండుగాని, అంతకు ముంగల ఆర్ని పట్ట పగ్గాలున్నాయె౽టా?...."

"ఎవుడైనంతేలే సింగన్నా.... సాగితె నవాబు, సొక్కింటే సాయిబు." అని జున్నెంకడు పెద్ద జోకేసిన వానిలా పెద్దగా నవ్వేడు.

"ఇదేనా ఎవారం, అసల్దేవన్నుందా?" లింగన.

ఆ మాటకు ముడుచుకుపోయిన జనం కదిలేరు. "మొదలెట్టండి....మొదలెట్టండి" అరిచేరు కొందరు.

"మొదలెటేదా" పెద్ద మనుషుల్నడిగి, నెమ్మదిగా లేచి—

'అరవకోకుండి.... అరవకోకుండి....' అని, పోశాల్గాడిని కేకేసి, "సెప్పరా" అన్నాడు.

"అట్టెట్ట.... పెద్దదాడితల్లి. ముందగా లదే సెప్పాల." అన్నారెవురో.

"ఎవురైతేం౽దా.... ఎదురంగుంది దేవర. చుట్టుంది కులం. పెద్దమడ్సులున్రు" అన్నాడు లింగన.

"ఎవురుసెప్పినా ఏంలేదుగాని. నేయానికి అదే ముంగల సెప్పాల." అన్నాడు కందుల బిచ్చం.

"చాటమ్మా.... పెదలు నిన్నే ముంగల సెప్పమంటున్౽ు. సెప్పు." కందుల బాలయ్య సమాధాన ధోరణిలో.

వొహటి, రెండు నిముషాలు దొర్లిపోయేక గుండు చాటమ్మ కర౽వోటుతో నెమ్మదిగా నిలుచుంది.

"అయ్యయ్య...."

"ఆగే చాటమ్మ...." టక్కున అన్నాడు బూరుగు సింగన్న.

తన వాదనగాడు తననే ఆగమనడంలో వున్న అర్థం చాటమ్మకర్థం గాలేదు. ఆగి, సింగన్నవేపు చూసింది.

సింగన్న పెద్దలవేపూ, జనం వేపూ ఓసారి చూసి, ఓసారాకాశంలోకీ చూసి, "బిచ్చవ్వాఁ... యిది లంజె పంచాయెతి. దొంగ పంచాయెతి కాదు. అప్పుగీకాదు. తల్లీ కొడుకుల తగువుపంచాయెతి. ఆర్నాళ్ళ నుంచి కులం కూకున్నా తెగకా, ముడి పడకా వుంది. దరీ-దాపూ దొరికిందికాదు- అంటేంది. సెప్పేవోడేగాని. యినుకునోడు లేడన్నమాట. అటాంటప్పుడు ఆర్నాళ్ళగాదు-ఆర్నెళ్ళు సాగినా, యాడేసిన గొంగళి ఆడనె వుంటది. ఒక్కంగంటే ఒక్కంగ ముందుపడం, అందుకని ఎవుడైనా, ప్రతవున్నెనికి నోరు పారేతె, ఆడికి పదిన్నయిదు తప్పు. నేయం జెప్పేవోడూ, పంచాయెతి తీర్చెగ్గి పరసెగ్గి సెప్పేవోడుంటే సెప్పుకోవచ్చుగాని, పరాసికంగ పచ్చపాతంగా ఏంసెప్పినా తప్పే! ఏఁవంటవ్?" అన్నాడు.

"అనేదేంది?.... ఎవారం తీరెంత! యినవిగాని, వోగటం తప్పు. పెద్దలేవన్నదారి తప్పితే తప్పు. అస్సలెవారంతో జనానికేవీఁ లేదు." అన్నాడు కందుల బిచ్చం.

కర౽రిసాప్కు కస్సున "అదెట్ట. మేవ్వాఁ కులంగాదా? యిది కుల పంచాయెతిగాదా. మాకు నోళ్ళేవ్వా. ఎవారవఁన్నావ్-ఎప్పుడికి తోచింది ఆడు సెప్పుకోకుంటే ఎందుకింట జెనాన్ని పిల్సింది?" అన్నాడు.

"ఓ సోస్....యిది లింగిరి, అవఁరారం గాదే....సినాసులపురం. దమ్ముంటే మాటకి మాట కాసోక్క." అన్నారెవురో.

ఆ ఊతంలో-జనంలోంచి, జనానికర్థం గానంత గం౽దగోళం. గుసగుసల గడబిడ.

కనకం దాలయ్య నోరు చేసుకొన్నాడు. "పొరుగూరు పెద్దలు. పద్దతొకటి సెప్పి౽ను ఆర్నాళ్ళు తగువు తెగలేదంటే మరాద్నే వుంది కత.... అందక్కని ఎవుడిమాటో. వొకడి మాట యినుకుంటే పనయిద్ది. ఎవురు సెప్పినా నేయవే తప్ప వేరేవీఁ సెప్పడు." అన్నాడు.

"సర్లే. ఎవారం నడపండి. అదీ సూత్తంగా" అన్నాడు లింగన్న.

"సెప్పవే చాటమ్మ....ఉన్నదున్నట్టు దేవర మొగం సూసి. కులంత సెప్పు...." అన్నాడు కనకం బాలయ్య.

"అయ్య.... య్య.... ముసల్దాన్ని గియ్యాల్నో. రేపియ్యాల్టికో వల్లకాట్ల పండేదాన్ని. ఆ తల్లిమిదొట్టు. అబద్దవేఁ గనక్క సెపితే మి అసిద్దం తిన్నంతొట్టు. ఉందున్నట్టు సెపుత "అని ఓ నిముషం పైగాపొడిదగ్గుదగ్గి. "అస్లీ తగువియ్యాల పుటిందేవీఁగాదు. ఎవంట ఆ సింతిరేల పోర్గాన్ని నా కొడుక్కి పనవాడ్నో ఆగ్గో, గయ్యాల్నే పుట్టింది నిప్పు. ఆ మాయదార్ది నా కొడుక్కి ఏ మందో. మాకో సూరి పోసిం౽దన్న. అదొచ్చినాక, ఆడు నా సేతి కూడన్న మురక జొట్టంలె. నాసూ పిల్లల గనక్క పోలే౽దన్న. నా కెరకే....పద్సె తనానున్నోళ్ళు. ఆళ్ళనే వుండనియ్యనుకొన్న. అగ్గో. అట్టనుకుంటవే తెచ్చింది సిక్కు"

"నీ యవ్వ. తగువెట్టొచ్చిందో సెప్పమంటే యిదంతె దేక్క?" ఎరమాల ఉంజెయ్య.

"ఉరేయ్ కుంటిగా,....నీకెందుక్కరా? దానిట్టవొచ్చినట్టు సెప్పనియ్ సెప్పేదాన్క్కి లేనొప్పి, యినోడ్కి-నీకేం౽దా?"... గద మాయించినట్టుగా అన్నాడు కనకం బాలయ్య.

"సెప్పవే!" కందుల బిచ్చం.

గుండు చాటమ్మ మళ్ళీ అందుకుంది "ఆ .... ఏవిఁరన్న. యాడిదా కొచ్చిన ....సిక్కొచ్చిందిగాదు? .... అబ్బో.... అదొక్క తీరున్నా? నా కొడుక్కి మనువు గాక ముందుగల నన్ను దేవర్ని సూసినటు సూసిండు. వాళ్ళయ్య నా వు బం తి కి బోగాలోరింటికాడ మిత్తికి డబ్బులెత్తెచ్చి. నాగాకి వొడ్లుతెచ్చి. కులానికి బంతి సుత పెటిండు. నాను ముండమోసినాడు కోగ్గుడ. రైకపీటి తెచ్చిండా! నా కాల్లో చ్చినా. ఏల్లొచ్చినా కొడుకు వొడ్డునబడ్డ సేపిపిల్లిలా కొట్టుకునోడు. ఆదేం తినోడో ఏవోగాని నాకుమాతరం మూకుటినిండా అందులుంచోడు....జనాని కెరకే....నానేం అబదం సెప్పటంలే....

కొడుకు దొర కాడ జీతం. గుడ్సెలి నీళ్ళప్పులు .... అన్నీ సూసుకుంటం కటం గుండని నానే అగో.... ఆ బాలయ్య న్నంట బిడీ, ఆ సింతిరేలి పోర్దాన్ని సూసొచ్చిన...అగ్గో....అదే ఏళ.... కొడుక్కి మతిల పురుగెక్కింది."

"అయితే ముసల్దాన. పోశాల్గాడి పెండ్లవేఁ ఆడి మతిర్శిందంటవ్?" అన్నాడు కందుల బిచ్చం.

"అన్నన్న.... సిన్నగంటం గాదా?.... నేనంటవే గాదా.... జనానికెరక్కి! యింగన్నల సంగతి సెప్పుకొంట వోరంకింద ఉవఁయుందంటే.... పెద్దోళ్ళు మీకన్ని ఎరక్కి! నా పద్సె తనాన నే నెట్ట బతికినో్న. మత్తని నానెట్ట చూసుకునో్న ముసలోడు సచ్చి ఏ లోకానుండో.... ఆడ్నెట సూసుకునో్న, అందర్కీ ఎరక్కి. గియ్యాలంటే వంట్ల సత్తువుడిగింది సూపూ సర్గానదు.... యిగ్గో ఈ నడుంల పొకటే పోటు. జరంత నడిత్తె కాళ్ళు గుంజుతయ్. గయినా పిరెంరోజులు ఎవుడు తెచ్చినియ్ ఆడికే సాలటంలే... బతిక్కినంత కాలవేఁ బతుక్కత. గుడిసెల మూరేస్కి తొంగుం టేవా తందిలే"ని. కీళ్ళపట్టున పరిగేరబోతన్న. ఏవోఁ.... తినేదా నట్గురు. తెచ్చేదాయిద్దరు ఉప్పుగలు కొచ్చినా మా బాగేనుకొన్న. పరిగడ్పునసం గెళ్ళి ఎసళ్ళెళ్ళ య్యేదాక వుండలేక పోర్దాన, సద్దిబువ్వేవఁన్నుందాని అనడిగివ. లేదంది....లేకుంటే మాల్లేని. నానగ్గో....గా తుమ్మసెట్టంతెల్లి పరిగ్గుడ్డ మర్సి మళ్ళొత్తున్న. గప్పుడే—గా కోడల్పోర్ది మూకిట్ల బువ్వేస్కొని కుంటిసాని గాడి చిన్న పెళ్ళెం రోటికాడ గోగాకు నూరాంజె, అడుక్కోటానికి పోంగ సూస్న. సెప్పెద్దూ! నా గుండె తరక్కిపోయింది. ఆ ఉక్కదాంట్లనే నాకో ముద్దేతె ఓ ...త వలాగిత్తె పరిగమ్మి తీసినా?....గామాటె అన్న ఆగబట్టలేక. దాంతో పోర్ది లేసిందన్న. ఒక్క పేటనగాదు. ముప్పిరేసి. నన్నూ, సచ్చిన నా మొగుడ్నీ. ఏ అయ్యకో తోలిపెట్టిన నా బిడ్డనీ-అదే-సింతమ్మనీ సాపియ్య సాగింది. మళ్ళీ ఆడికేం సెప్పిందో ఆడూ దానెంకే పలికిండు. గుడ్సెలుండొద్దండు. ఎల్లగొట్టిండు. అదేవోఁ గంజి పొయ్య నంది. యిదీ కత.... నానేం సెయ్యాలో్న పెద్దలు సెప్పండి. యీ ముసల నాన నానేడుండ? నేయుం సెప్పండి ఆడు గంజి పొయ్యకుంటే నానేం గావాఁల? దరవం చెప్పండి కులపోళ్లు? సెప్పలేరా. అగ్గో.... ఆ పాయిలన్నేయండి. అట్లన్న యీ పీడ యిరగడయిద్ది." అని ఆగింది గుండు చాటమ్మ.

కొంత సేపటివరకూ ఎవరూ పెదవిప్పలేదు. అంతటా వల్లకాటి వాతావరణం!

గుండు చాటమ్మ ఎవరేం చెపుతారో విందామని, నోరు తెరుచుక నిలుచుండి పోయింది.

ఉండీ. ఉండీ, కనకం బాలయ్య "అయినా నె సెప్పటం.... యింగేవన్నుందా?" అన్నాడు.

"అన్నన్న.... యింగేం సెప్పినా. ఎంత కడుపు సించుకొన్నా అసలెవారం గిదే? ఆడు గుడ్సెల్నుంచెళ్ళగొటిండాయె.... నాకేటి దారి?"

"ఆడి సంగతటుంచవే.... ని కట్టం సెప్పుకో.... గింతేనా, కోడల్దింకేవఁన్నందా?" అన్నాడు బూరుగు సింగన్న

కందుల బిచ్చం టక్కున లేచేడు. "కోడల్దాని ముచ్చటెందుక్కి? ఎవారందీనికీ దీని కొడుక్కిగాని. కోడల్పోరితోగాదు. దాని మాటెత్తొద్దు" అన్నాడు.

"పంచాయెతెవర్తొ నేడిగాదు. అప్పలెట్టొచ్చిందనేది- వరస."

"గంతంతే.... కిటుకంతా ఎరగ్గాంది. ఎవారవెఁట్లా సాగుద్ది?"

"మతుంటే మా సక్కంగ నడుత్తది. బువ్వంత పిసిక్కి సూడాల్లా.... ఒక మెతుకు సూత్తే తెల్వదేటీ. దానికీ, దాని కోడల్పిల్ల గిట్టటంలే. ఈడోవోఁ సచ్చేదవైండు."

"యిగ్గో.... ఎవడ్డాడు?.... తప్పుడెవారం నడుపుతుంది.... ఎవుడ్డా సచ్చేదవ. ఆడా?....ఆడారి?....సీయ్యావ్వ....ఆడి బాధలేంటో యినకుండానే అడ్డి సచ్చిపుమ్మి అంటావేఁటా?...."

"అప్పులది- ముసల్ది మా రంప రాకాసి."


దీపావళి శుభాకాంక్షలతో !

# బాజల్ విందు భలే పసందు




శ్రీనివాస బాట్లింగ్ కంపెని
ఏలూరు ఆంధ్రప్రదేశ్

Grams : BAJAL Phones : 1044, 628

"రాపవోఁ.... కంపో మన కెందుగ్గానీ.... ఏకేవఁన్న సేత సెం: సెప్పనె."

ఎవారం తీరింటూండిపొయిన గుండు చాటమ్మ తన నెకరో రంప రాకాసనే సరికి, రంప రాకాసిలా గట్టిగా- "అవ్వ నా.... నా(న్నా కాసినే.... నీయ్యవ్వ కులంగదాని నాయం సెప్పవంటే నన్నె ఆడిపోసుకుంటున్నా(రా. అదంటే పడుసెత్తనా నుందు. అప్పో, సప్పో సేః సార సుక్కపోయిత్తదని కకురిల, నా పుసుట్టెట్టుకుంటా(రా...." అని ముక్కు చీద సన్నగా ఏడవసాగింది.

"ఏడవకేడవకే .... నీకొచ్చిన బయవేంది? యిదికులంగాద నేయవేఁ సెప్పరులే.. నువ్వొళకుండు"- జున్నెంకడు.

"ఏరా పోశాల్గా, నువ్వేం సెప్పుకుంటవో సెప్పుకో...." అన్నాడు కనకం బాలయ్య.

గుండుపోశాలు లేచాడు ముత్తేలమ్మకు దండం పెట్టేడు. జనానికీ పెట్టి. "అయ్య నాను సెప్పేదేవీఁ లేను. మామ్మ నా పెళ్ళాన్నెన లోర్వటంలె. అది కుదిరిచ్చిన పోరగదా, కాపరానికొచ్చి ఆరేళ్ళాయె! నలుగురు బిచ్చాలాయె! దాన్నింకా అయిన్లానికీ, కాన్దానికీ ఆడిపోసుకుంటుంటే, దాని బిచ్చాలముందే దాన్ని సాపిత్తంటే, అదేవో కాపరం సెయ్యనని పంకేతుండె. తల్లారింటికి పోతనంటుండె. యింగేం సేసేది? మమ్మ నుండని తె అదుండదు. అదుంటే మమ్మకి గిట్టదు. అందుకని మమ్మని ఏరుండమంట. ఆ గిద్దెకు నాకె లెయ్యో నానే యిత్తనన్న. గది-గదే తపొచ్చింది. నన్నూ. దానీ. నా బిచ్చాల్ని సుత సుత మెళ్ళేసి సాపియ్య సాగింది. ఏం సెయ్యవంటవో కులం సెప్పండి" అని. నేను చెప్పింది వరసనె వుందా? అని అడుగుతున్నట్టుగా చూసేడు బూరుగు సింగన్న కేసి.

బూరుగు సింగన్న మోదుగాకు చుట్ట తీసి, నోట్లో పెట్టుకొని, చెకుముకిరాయి తీసి నిప్పుకొట్ట సాగేడు. కందుల బిచ్చం వల్ల గాలి తోచి, తలగుడ్డ విప్పి వంటికి కప్పుకొన్నాడు. కనకం బాలయ్య ఏవీఁ తోచక ఆలోచించక, వుండిపోయేడు. పెద్దలెవరూ ఏవీ మాట్లాడడం లేదు. అసలు మాట్లాడేందు కేవీఁ కనిపించరం లేదు.


ఊరి బయట బయళ్ళలో నక్కల ఊళలకు గూడెంలో కుక్కలు బదులరవ సాగేయి. జనం మధ్యలో ఉన్న ఒక్క గజ్జికుక్క అరవబోయి చాతగాక మూలగ సాగింది.

"సెప్పండి కులం. అటూ, యిటూ, యిరు వోదన లిన్నార్గా.... తోసిందేవోఁ చెప్పండి." ఒక కులపెద్ద.

జున్నెంకడు సరాయిస్తూ లేచేడు. "ఏం సెప్పాల. గిదేవఁన్న పవురసవుఁన్న పంచేయత్తేతే గదు. తల్లీ కొడుకుల్డి. కోడల్దానికీ, అత్తకీ గిట్టక రవులుకొన్న నిప్పు: అప్పలిది కులందాక రాటవే బావుండ్లేదు." అన్నాడు.

జున్నెంకడి మాటలకు కనకం బాలయ్య మండిపడుతూ "సిగ్గేడలే(దెంకా....నీయ్యవ్వ ముండమొయ్య.... నీది నాటకా. తాటిపట్టార....తు....ఎదెవ" అన్నాడు.

జున్నెంకడు మనసెరగని మనిషిలా నవ్వేడు.




బూరుగు సింగన్న లేచి, జనాన్నంతా వోమారు పారజూసి. "యినుకోండి. యిది తల్లి, ఆడు కొడుకు. భూఁవీకి ఎవుడేగానీ తల్లిని కాదంటే ఆడు పురుగులు బడి సత్తరట. ఆడు మడిసేకాడు. తలంటే-ముత్తేలమ్మెనక ముత్తేలమ్మంత బరాబర్! ఆ తల్లి ఉన్నంతకాలం వుండదు. రేపోమాపో రాలిపోద్ది. అందుగని దాన్ని కాత్తె సుద్దపు సూపు సూడాల. కాల్నొచ్చినా, కడుపునొచ్చినా ఆద్దోవాల. అదే పెపంచాన ఉంది. మనల్ని కన్నోళ్ళకే మనం గంజి పొయ్యకోకుంటే, ఆడు పావేఁ.... అందుగని యీడు పెళ్ళవఁలిగించని తల్లి నెరుండ పన్డం నేయనేఁనా? పెళ్ళాం పోద్దని తల్లిని పొమ్మన్టం నేయనేఁనా? పెళ్ళాం మ తిత తలిని బువ్వకి మాడ్సటం నేయవేఁనా?.. సెపాల్సింది కులం." అన్నాడు

"ఎవుడు.... ఆడు పోశాల్గాడు ఎల్లగొటిండా? ఏరుండమండు.... గుర్వాల నెమ్మదేక ఏరుండమండు. గిట్టనపుడెవరు మటుకేం సేత్తరు?"

"అది యిత్త దాక మనువు చేసిందిందుకట్టా?"

"సేత్తెమటుకు?"

"మనువు సేసిందని నోరు సేసుకోటవేఁనా? గయినా అది సాకిందీ మనువు చేసింది కొడుక్కు. కోడలాని మీద దాని పెతన వేంది? అప్పో, అమ్మా అనుకోకుంటే ఆ కోడల్ది మాతరం మడ్సి కాదా? దానికీ సీపూ, నెత్తురుండదా? పవురెం వుండదా?"

"ఓర్నీయబ్బ....ఆడదానికి పవురెవేందిరా! లోకం లింకా ఆడోళ్ళల్లే(రా.... కులంలేనా వుంది? యింగేం, పవురెం వుంది గాదా, పెత్తనం గూడ అంట గటి, మొగాళ్ళ వందరం గాజులు తొడుక్కుందాం." ఎరమాల కుంటెయ్య అనేసరికి జనం కిసుక్కున నవ్వేరు.

"ఓరేయ్, కుంటిగా.... నీ యవ్వ ఎవారం మా తెల్పినోడ్వి అయినట్టు వాగుతున్నవే(టా? ఆడోళ్ళకి పెతన వుండ గూడదని ఆ ముత్తెలమ్మ సెప్పినా(దా.... మనందరిక్కి దేసంల వునో ల్లంగార్ని పాలిత్తంది గా(దా అమ్మవారు. ఆరుమట్టి ఆడమడ్సి కాదా!' అన్నాడు లింగన. అతిసప్పుడప్పుడు రాజకీయ సభలకు జెండాలు పట్టుకునేందుకు వెళతాడు. ఆ జ్ఞానంతో ఎక్కువే తెలిసిన వానిలా స్వరంలో ఓ విధమైన ఎగతాళీ, చూపులో కీపీ ఉంచుకొని అన్నాడు.

"అగ్గగ్గో....ఎవారం ఒర్పు తప్పనీకండి. గుండుదాని ఎవారానికొ ...గాని. లోకం ఊ సెందు(కా?...." జున్నెంకడు.

జనం ఆగేరు.

ఆగీ, ఆగీ, కందుల బిచ్చం లేచాడు. జనం సద్దు చేయటం ఆపి, చెవులు రిక్కించేరు.

"బూరుగు సింగన్న చెప్పింది కులం యింది....నేనూ రెండు ముక్కలు సెప్పుకోకుంటే బావోదు గన్క- నాకు తోసిం దేవో సెపుత :...." అని పెద్దల్నీ, జనాన్నీ ఓమారు కలయజూసేడు.

"ఆ చూపుకు జనం అనేకంగా బాష్యాలు చెప్పుకొన్నారు.

"పెద్దలన్నట్టు తల్లికి కూడెట్టని కొడుకు కొడుకేగాదు. కొడుకు వొంట్లె సత్తువున్నంతకాలం, అది మట్టయినంతకాలం సాకాల్సిందే : ఎవురూ కాదనరు. కాని ఆడు కాదంటుండు. ససేమిరా సాకనంటుండు? ఎందుకంటుండు? ఆడు మడ్సి జల్మెత్తలేదా? కులం ఊత్తరని, దొరు తంతరని, ఆడికి తెలీదా? దేవర సెపిత్త దని తెలీదా?.... అన్నీ తెలుసు : తల్లి నెల్ల గొట్టడంలో ఎంత ఉసురుందో, పాప వుందో అంతా తెలుసు. తెల్సి గూడా సేత్తన్నడంటే అగ్గో అక్కడే వుంది కిటుకు." ఆగేడు బూరుగు సింగన్న.

"ఊ....కానియ్," కుతూహలం పెరిగిన కొందరు:

బూరుగు సింగన్న చలాకి చిలిపి నవ్వు చిదిమేడు. ఠీవిగా మీసాలు దువ్వుకొంటూ కందుల బిచ్చాన్ని చూస్తూ, "బిచ్చవూ.... యిను. ఆడికి అంటే పోశాల్గాడికి పెళ్ళయింది. ఐ ఆరేండ్లయింది. నలుగురు బిడ్డలూ వున్రు ఆడూ ఆడి పెళ్ళం రెక్కలిర్సుకోనో, డొక్క మాడ్సుకోనో పిల్లల్ని సాకుతుంట్రు. యింగ-యీ ముసల్దాని బుద్ధట్టుంచు. బలవేంది? పోశాల్గాడు కొడుగ్గనుక ఆడు పెట్టాల. సచ్చుకుంట పెట్టాల. మరి ఆడికీ కొడుకులున్రు. ఆళ్ళని తనకే కన్న పెళ్ళవుం ఉంది. తల్లెంతో- పెళ్ళవూ అంతే....పిల్లలూ అంతే.... ఆ డొక్కడే అందర్నీ ఆదుకోవాల. ఆడు సచ్చి పిడికెడు మన్నయినా కులం తిట్టదు గాని, యిళ్ళల్లో ఏ వొక్కర్ని ఎండ బెట్టినా తిట్టకుండా వుండరు. అదీ ఆడి బతుకు.... అడకత్తెర్ల పోక చెక్క. ఆడ్ని ట్టుంచు ఆడి పెళ్ళం ముసల్దాన్ని గిట్టటం లేదో, ముసల్దే ఆడి పెళ్ళాన్ని గిట్టటం లేదో-రోగుట్టా ముత్తేలమొక్కరి కెరక. అదుంటే యిదుండదు. యిదుంటే అదుండదు. యిప్పుడెట్టా? ఆడు తల్లి పక్క జేరాల్నా పెళ్ళాం పక్క జేరాల్నా? తల్లి నుంచుకోని పెళ్ళాన్నీ, పిల్లల్నీ ఎల్లగొట్ట వంటారా? సెప్పండి?" అన్నాడు.

# గమ్యం

గమ్యం సుదూరంగా కనపడుతూనే
వుంది :
మధ్య మన ప్రయాణం మాత్రమే
అగమ్యంగా- వుంది :
తూర్పు వెలుగు యిచ్చే తీర్పు
ఎలుగు విను :
మార్పు దారిలో నడుస్తూ అందరి
కోసం మను :

—యోగి




కందుల బిచ్చం చెప్పినదీ, యిప్పుడు బూరుగు సింగన్న చెప్పినదీ-ఎటాలోచిస్తే ఆటు న్యాయంగానే తోచేసరికి—జనం ఏం చెప్పలేక వుండిపోయేరు.

వొకటీ రెండూ నిముషాలు గడిచేక, నీరసంగా నిట్టూర్చి కీళ్ళపట్టుతో నిల్చొని కందుల బాలయ్య "కర్ర యిరగ్గూడదు, పాము బతగ్గూడదంటే ఏ ఎవారవూ తెగదూ. సావదు, కులం అంతా యిన్రు. ఎటు సెప్పాలన్నా ఊసురు వంటూంది. అందర్ని. ఆ కోడల్లాన్ని పిల్సి దానిమాటా యింటె పోలే?" అని నెమ్మదిగా అన్నాడు.

"అద్గో.... మళ్ళీ కోడల్లా నూసెందుక- అదేవన్న నీ ముంగలకొచ్చి. వాపోతే గన,గుడ్సె నున్నదాన్ని బజార్నెయట వేనా పెతనవంటే:" జున్నెంకడు.

"అనకుంటెమటుక, అస్సల్గుగవే దాన్నోటి. అది సుత కులంలకి రావాల్సిందే" గుండు చాటమ్మ కూచొనే గట్టిగా అంది.

"నువ్ తాలవే ముసల్దాన. పెదలవున్నం ఎదురంగ దేవరుంది, నేయం నేయవే." అన్నాడు కనకం బాలయ్య.

"సూసిర్నా....యింత కులం ముంగల్నే మమ్మ గట్ట నోరు సించుకుంటుంది.ఇంకా గుడిసెలెంత అరుత్తుందో గుణించుకోండి" అన్నాడు గుండు పోశాలు.

"నీ పెళ్ళానికి నోర్లేదు కర్దా....ఎదెవ సచ్చినోడ....ఆడదాని సేతల బొమ్మయి దాని కొంగెట్టుకొని కన్నదాని ఉసురెట్టు కుంటవ్ గాద్రా....నీ గత్తర్రాను....ఆ పెద్దమొక్కరొచ్చిన్నాడు విన్నెట్ట సాకిన్నో గాపకెం లేద్రా? యిందాక నిన్ను సాకుతుంది." అని యిక ఆపుకోలేక కుమిలి కుమిలి ఏడవసాగింది.

"అగ్గో. యిన్కన్నా పెద్దలు....నానే వన్న?"

"ఏయ్....ముసిల్దానా. నీకేవన్న వాళ్ళు తిమ్మిరిగుండాదె? నీయ్యవ్వ.... మళ్ళీ నోరెత్తితే సీరేతం యిది పంచేయెతి యిట్టవొచ్చినట్టరిత్తే ఎలేత్తం." గదమాయించేరు వెనుకెవరో.

గుండు చాటమ్మ ఏడుపు పూర్తిగా తగ్గించి గొణుక్కోసాగింది.

జనంలో చాలామంది ఎవారంలో మంచి పట్టుదొరక్క నిరుత్సాహపడి పోతున్నారు. వాదించటానిగ్గానీ,ఆలోచించటానిగ్గానీ, అసలు తగువులోనే సరైన బిగువు కన్పడలేదు.

కనకం బాలయ్య దూరంగా మాట్లాడుకునే వాళ్ళను గమనించి, గదమాయింపు స్వరంతో "ఎవుడ్రాడు. నీయ్యవ్వ....



# హీరో ఠాకూర్ సింధీ కవితలు మూడు

[హీరో ఠాకూర్ జననం 1943 లో పాకిస్తాన్‌లోని హైదరాబాద్‌లో. దేశం రెండయినప్పుడు శరణార్థిగా బొంబాయి చేరుకున్నారు. అక్కడే కాలేజి స్థాయి వరకూ చదువులు పూర్తిచేశారు. 60 వ దశాబ్దంలో అవతరించి నిలదొక్కుకున్న హరీశ్ వాస్వానీ, వాసుదేవ మోహి, కృషన్, రాహీ ఆనందఖిమానాలతోపాటు ఆధునిక సింధీ కవిత్వంలో కొత్త ప్రమాణాలనీ, భావావేశాన్ని ప్రవేశపెట్టారు.

హీరో ఠాకూర్ కవితలు 150 కి పైగా వివిధ పత్రికలలో అచ్చయ్యాయి. "గోలియాం" అన్న కవితా సంపుటీ, "కాజీ కదన్ జో కలమ్" అన్న పరిశోధనా గ్రంథమూ వెలువడ్డాయి.

కొలువు : ఆకాశవాణిలో సింధీ న్యూస్ రీడర్.]

## జీవితం - కాలం

జీవితాన్ని
  అలమరా అరలో
అలా
ఓ వేపు పెట్టి ఉంచాను.

కొన్ని పుస్తకాల్లాగ
ఎంతో ఆసక్తితో
లైబ్రరీనించి తెచ్చుకుని
నిర్ణీత గడువులో
చదవకుండానే
తిరిగి యిచ్చేయాల్సివచ్చినట్టు-
కాలమెంత కిరాతకమో !

## రైలు పట్టాలు

ఇంకా కొనసాగుతూ ఉంది
  నిరంతర మది
ఒక శూన్యంలో ఉద్భవించి
మరో శూన్యంలో అస్తమించుతూ
మనము (నేనూ, నువ్వూ)

అట్లా కాదు
రైలుపట్టాల్లా మనమే
మూలం
చరిత్ర ఘటనల రైలు పెట్టెలు
          నడుపుతో.

## దినపత్రిక

వార్తలు-వార్తా కథనాలు
  గంటలు నిమిషాలు సెకనులు
పత్రికల కాలాల్లో
పదాల గూళ్ళల్లో
ఘటనలు రూపాంతరం చెంది
వాటంతటవే తెరలు
          తొలగించుకుంటూ వచ్చి
మనస్సునిండా అలముకుంటాయి.

మసక మసక వేకువజామున
రోజూ ప్రతిరోజూ
న్యూస్ పేపరబ్బాయి సూర్యుడు
మా వాకిట భళ్ళున తెల్లారే
తాజా దినపత్రికను పడేస్తుంటాడు.

సింధీ మూలం : హీరో ఠాకూర్          తెలుగు అనువాదం : శ్రీపతి

బువ్వొడ్డు తిని మదమెక్కిన్నార్రా ?" అని, "అందరినండి.... వొకటి తెత్తంది. గిది తల్లీ కొడుకు లగునేగాని, అస్సల్తు గువు అత్తాకోడళ్ళకే.... కుండ పెత్తనం కాడొచ్చింది. బువ్వకుండ వోరి సేతలుం డాలి ? గుడ్సెల బువ్వ పెట్టాల్సిందెవ్వరు.? అత్తా? కోడలా ? ఓరు పెడితే నేయం ? గది తేలిత్తే యీ తగువు తేలుద్ది." అని, జనాన్ని పారజూసేడు.

"గట్లయితే పోశాల్గాడి పెళ్ళం సుత పంచేయ తిలకొచ్చి ఏదోసెప్పాల్సిందే." కూచునే అన్నాడు లింగన.

"మళ్ళా........ఎవుడ్రాడు. నీయ్యవ్వ కట్టడిడితే.... కులం లేద్దా.... నిల్చోండి. సెప్పాల." అన్నాడు ఎరమాల కుంటెయ్య.

జున్నెంకడు లేచేడు. "యింగేం లేదు, పోశాల్గాడి పెళ్ళవూ వొచ్చి, దాని తప నేందో అదీ కులం ముంగల సెప్పుకుంటే కులవేదన్న ఆలోసిత్తదిగాని. కుండల బువ్వ కుండల్నే వుండాల. కూనగాడు దుడ్డులా బలవాలంటే కుదర్దు." అన్నాడు.

"అది రానంటే, రానంది. మయ్య మనువిచ్చింది. మొగుడితకాపరం సెయ్యటానికిగానీ, కులం ముంగల సిగ్గుబోయి నిల్సోటానికి కాదని, పోద్దాల నా మొగా నంది." అన్నాడు బయర్లేసేపు.

"దాన్నిగతరగ....ఓడికోస వొత్తద్ర ....దానబ్బావొత్తడు. యిది కులవా?.... మరేవన్నానా? ఓసోస.... యిటవంటి ముచ్చైపొగరోళ్ళు ఎందర్రాలేదు. సెంత లేసోక్లేదు?" అని కనకం బాలయ్య జనాన్ని చుట్టూ పార జూసి." ఉరేయ్..... దాసరోడ. యాడున్నవ్రా.... పో, పోయ్ పోశాల్గాడి పెళ్ళాన్ని తోలకరా."అన్నాడు.

దాసరి రావులు గుణుక్కుంటూ లేచి వెళ్ళాడు.

"అసలు కిట్టుక్కలమారే అది-అది కులంల నిలవాల్సిందే. దాన్నా....సీరిప్ప సిరతబరికల్ల బాదినా పాపం లేదు" కసిగా గొణిగింది గుండు చాటమ్మ.

ఆమె చుట్టుపక్కల కూడొన్న వాళ్ళు-ఆ మాటలకు నవ్వుకున్నారు

పెళ్ళాన్ని ఈ లంపుంచు నిలేస్తున్నం దుకు గుండు పోశాలు లోలో ఉడి పోయేడు కాని కిక్కురుమనలేదు. అంతే తప్ప.

"ఆఁ! ఆఁ! ముసల్దాన్ని ఆడిస్తుంటే పిలక" గుండు చాటగా అంది.

గుండు పోశాలు చివ్వున లేచేడు. "నియ్యవ్వ.... ఎవురే ముసల్ది....నువ్వా.... సీ.... ఎనకెవురున్నో, పిల్లగాళ్ళకుందో, లేదో, మూడకుండ బర్రె తాగినట్టు మూకుడు గట్క తాగుతవ్, నువ్వు ముసల్దినోడికి పుట్టెలేదు" అన్నాడు

"ఒరేయ్.... నువ్ నోర్ముయ్ తనా, లేదా? ముంతెడు నీళ్ళకే ఉలిక్కిపడితె, పొంతె డున్నాయిరా ముంగల "నవ్వులా ఎరమాల కుండెయ్య.

కందుల బిచ్చం, నవ్వుతో "నీ తల్ ముండమొయ్య.... మీ అత్తా కోడళ్ళ తగువు సూస్తుంటే— ముందటేడు మా వూళ్ళె గింతే జరిగింది. అత్తాకోడళ్ళకి తగువొచ్చి పోరితావు (గొట్టి) పోయింది. ముసల్ది సత్తె రాష్ట్రాని కొత్తి లేకుంటే రాను.నానేసత్త అంది. ఆకరి కదీ సావలా యిదీ సావల. దాని మొగుడు కాత్తె మెత్త నోడు. ఎటూ సెప్పలేక. ఎవర్నేడ్నన్నా సావంతని. ఆడుపోయి దొరల పంచన సేరింది. ఆడి పెళ్ళవేవో. తల్లారింటి కాడ ఎవడ్నో మరిగి కుతి తీర్చుకుం టాంది. ముసల్దేవో, ముద్దడుక్కోటానికి ఊరిలెంట పడ్డది. గయ్యాల బువ్వకుండ కాడొచ్చిన తగువుత. గియ్యాలా గుడిసె నేల మటమైంది.... నీయ్యవ్వ.... ఈ కుండ పెత సం ఎ కు లం ల లేదు మన కులాలెందొక్క ....ఎవురే తేరింది ముద్ద? అస్సలు కన్నార కూడు లేకగాని, అదేవుంటే ఈ తగువులేరావు" అన్నాడు

జనంలో కొంతమంది నవ్వేరు. కొం దరు నిట్టూర్చేరు.

"కన్నార కూడంటే ఏందో ఎరకే నారా?" బూరుగు సింగన్న కూడొనే అన్నాడు.

మళ్ళీ తనే "నెలకేరం... మీ కెరక్కను కొంట.... మా వూళ్ళె ఊరాంబోతు నాదుల్లుంటె మా రాజులు అలగా జెనానిక్కి అన్నదానం సేసిర్రను. నీయ్యవ్వ........ బువ్వంటే బువ్వగాదనోక్క. మన కులా నెవుడూ. అంత బువ్వ తినటవట్టుంచు. సూసెరగడు. సన్నొడ్ల బువ్వ. తిరగ మోతవేసిన కందిపప్పు. యింగా కొరివి కారం....యావయిందంటే మాగూడెంల ఆడొకడుండురె.... జంగిలి బరిగొడ్ల సాంబడు....ఆడికా బువ్వ సూసేసరిక్కి పేనం రెపరెప కొట్టుకుంది. యిగ్గో.... .... గొంతుకాన నాలుగు పటెడు తిండు. అప్పటి కాడి కుతారలు బువ్వ తినోళ్ళని పారజూత్తుంటె ఆడి కళ్ళు బైరు కమ్మిన య్. అందరికంటే తనే తక్కువ తిన్నడనుకొండు దాంత బయటికొచ్చి. తెట్టె గోడెక్కి జేరి. గొంతుల ఏళ్ళెట్టు కొని. అంతా కక్కి. మళ్ళాపోయి రెండు

దీపావళి శుభాకాంక్షలు!

మీ మనస్సుని మురిపించే మంచి పుస్తకాలు....
యం.శేషాచలం & కంపెనీ, మచిలీపట్నం-సికింద్రాబాద్ వారి
క్రౌన్ సీరీస్ బుక్స్!
ఈ సీరీస్‌లో 1978 ఏప్రిల్ తర్వాత విడుదలైన
యద్దనపూడి సులోచనారాణి నవలలు!




పైనాలుగూ ఒక్కొక్కటి 20,000 కాపీలు అమ్ముడవటానికి శరవేగంతో పరుగులు తీస్తున్నాయ్!
మీరింకా చదవక పోతే మీ దగ్గరలో వున్న పుస్తక విక్రేతని అడగండి! లేకుంటే తెప్పించి పెట్టమనండి. కాదంటే మీకు కావలసిన నవలల ఖరీదులో 1 రూపాయి తగ్గించి క్రింది చిరునామాకు M.O చేయండి. ఆరూపాయికి వి.పి. పెట్టి పంపిస్తాము.

ఆంధ్రప్రదేశ్ బుక్ డిస్ట్రిబ్యూటర్స్, 3237 రాష్ట్రపతిరోడ్, సికిందరాబాద్ - 500003



డా॥ పి. వి. కె. రావ్.,

B. A.,

వైద్య విద్వాన్-వైద్యాచార్య

సెక్స్ స్పెషలిస్ట్

వివాహాము వాయిదా వేయనవసరము లేదు. సంపూర్ణ పురుష శక్తి ఆయుర్వేద చికిత్సద్వారా పొందండి. దురభ్యాసములకు లోనై పోగొట్టుకొన్న యవ్వన శక్తిని తిరిగి పొందండి. ఆయుర్వేద ఇంజెక్షన్లతోనూ, విద్యుచ్ఛక్తి పరికరములతోనూ ప్రత్యేక చికిత్స-పోస్టుద్వారా చికిత్స కొరకు 35 పై॥ కవరు పంపుతూ సంప్రదించండి.

(క్యాంపులు లేవు.)

రావూస్ క్లినిక్

ట్రావెలర్స్ బంగళా రోడ్,

తెనాలి-522 201

ఫోన్స్ : 700 & 1010




SUVARNA

పట్టెకలు తిందు. ఆ ఎనక పదినాలు బువ్వ తింటోటు ...... అదిరా మన కులంల బతుకు." నీరసంగా నిట్టూర్చేడు బూరుగు సింగన్న.

"అది కాదే మా...." జనంలోంచి వొకరు ఏదో అనుమానం వెలిబుచ్చబోయి, దాసరి రావుఁలు. అతనెనక గుండు పోశాలు పెళ్ళాం గుండు తానమ్మ రావడం చూసి ఆగిపోయేడు.

రావడంతోనే గుండు తానమ్మ మొగుడి కోసం పారజూసింది. అది గమనించు కొన్న గుండు పోశాలు "ఆఁ... ఆఁ.... నాసిద్నే వున్నలేసె....బయం నేదు. పెద్దలడిగిందేవోఁ సెప్పు." సుమారుగా కేకేసినట్టు గట్టిగా అన్నాడు.

"నువ్వాగ్రా...."అని కనకం బాలయ్య గుండు తానమ్మతో "ఏసేఁ పిలాన, అన్నలగు వెందిసెప్పు. దేవరసాచ్చిగ సత్తేఁవె సెప్పు. అసిద్ద సెప్పక." అన్నాడు.

తానమ్మ ఏం చెప్పాలో తోచక, మొగుడి కేసి చూసింది.

"సెప్పసే, మమ్మకి, నీకు తగువేందో సెప్పు." గుండుపోశాలు.

గుండు తానమ్మ ఎడం బుజాన నున్న చంటోడ్ని కుడికి తీసుకొని, జోకొడుతూ, "పెద్దల కెర్కలేందేంది? ఆ ముసల్దాన్త నానేగలేను. మమ్మగారింట్కి పోత. నానీ కాపరం సెయ్య." అంది.

"సెయ్యక."

"నానెం డిక్కులేన్దాన్నా. యీడిర్చుకునే రెక్కలెయ్యి పుట్టింట యిప్పుకుంటే బత్కపోతనా?"

"అంతరికంగుండావే .... పోర్గాళ్ళు!"

"పోర్గాళ్లేంది .... ఆ ఖర్చు నాత నే పుంట్రటు."

"నీయ్యవ్వ....పెదలవఁడిగిదేంది, నువ్ సెప్పేదేందే? .... అన్నలగు వెట్లొచ్చింది?"

"సద్దిబువ్వొంచుకుని లేదన్న వంట. సత్తెవేఁనా?"

"వామ్మో.... వామ్మో.... నీ అసిద్దం గూల.... ఎవుతది అంది! గుడ్సెల్లో వుందో అవఁకి తెల్సా? నానేవఁన్న ఉట్టినేసొక్కని ఊరేగుతున్నవా?.... అమ్మ ముత్తెలమ్మ తోడు.... నా నల్గురు బిచ్చాలోడు గారెత్తిరేవఁయిందంటే, యింటిల్లపాది, పిల్గాళ్తో సుత ఉపాసవున్నం. పొద్దాల్నే పిల్గాలు గేరొచ్చినట్టున్రు నా కడుపు తరక్కపోయి. గవుండ్లోరింటికాడ పేడకళ్ళు తీసి, సెంగులప్పట్టెడు సద్దిబువ్వ తెచ్చున్న. ఆ ముద్ద పిల్గాలకి పెడదావఁనుకున్న ఆళ్ళే నలుగుర్ని ఆళ్ళకే సాలదు. నానేవఁన్న తింటే, కింకిరి తిన్నంటోట్టు."

"ఎవేఁ ముసలాన?"

"అయ్య ...యిన్న. వొక్క పట్టెడుంటే నానెందుకాసెపత్త, మూకుడు నిండుంది. యింటిల్లపాదీ తిన్రు."

"అది కింకిరి మీదొస్టేసుకుందే!"

"ఓ సబ్బ....ఒక్క ముదేసి సూడు. అపవంటోట్లు లచ్చేసుకొంట" అంది ఈసడింపుగా గుండు చాటమ్మ.

"ఓసమ్మ....సిత ఎవుడేగుతదే! నేనోపిత....నువ్వే ఊరేగు." అంది గుండు తానమ్మ.

"ఆఁ....ఆఁ.... జెనాని కెర్కాలు! ఎవురియి సిలకపలుకులో.... కయిక పలుకులో...."



"ఆగండే ...మరీ తెగిడ్సి పోతున్నను. ఏవే, పిల్దానా .... ముసల్దాన్నెల్లిగా దే అదెట్ట బతికుద్దే ... దానికెనకా ముంగల ఎవన్నన్ను సెప్పు. కోడలవ్వయినా, కూతురు వయినా ...." కనకం బాలయ్య.

"అట్లనుకుంటే లేందేంవుంది? నానంట సవితినంట సెడిందాన్నంట. సీరిడ్సిన దాన్నంట....ఆ కూత లేంది? నాకు మాతరం పవురిసెం లేదా? మడ్సిని కానా?" అంది ఏడుపు గొంతుకతో గుండుతానమ్మ.

"ఏవేఁ, ముసల్దాన! నీకు మాట లెందేక్కా? ఏసిందేదో తిని, తొంగోక...."

గుండు చాటమ్మ గున్రున ఏదో గొణి గింది గాని ఎవరికీ వినపడలేదు.

గుండుతానమ్మ చిర్రున చీది, "అన్న. మీరే సెప్పాల. నా తప్పయితే, చెప్పుచ్చుక తన్నండి. అస్సలు సంసారవీఁదా వుంది—నేనా? ఆవాఁ? ముందగా అదితేల్సండి." అంది.

"ఏవేఁ.. ముసల్దాన. ఏంది నీ వివారం? అదసలు కాపరం సెయ్యాలని లేదేటే నీకు? అట్టయితే సాఫీసీదా సెప్పు. దానఁయ్యాని పిల్సి తోలెయ్. దాన్నిదే గిట్టకోకుంటే యింగెందుకే అది?" అన్నాడు కనకం బాలయ్య.

కొంత సేపేదో గొణిగి గుండుచాటమ్మ "నానేం సెప్పినా పల్సదనవఁయితున్న. అదట్ల సంజుతుండిగాని, మందారగాదూ? పొద్దాల నుంచీ, పొద్దోయిందాకా అయిన్దానికీ. కాన్దానికీ నన్నోర్చుకోకుండా ఆడిపోసుకుంటది. ఈదేవోఁ పతితునాగ.... ఉతు తేదు పేడి త్తేలక...." అంది.

"ఆ మాట్లినంఁ. నాను పత్తిత్తునిగానా? ఎవుడితపోయిన? దానికయేం మాటు? మందారనట....మందార్ని....ఓరి గుడిసె కాల్సినోన్న. కూల్సినోన్న సెప్పమనండి. యింతెందుకు? నాను నా మొగుడిత కాపరం సెయ్యటవేఁ గిట్టటం లేదు. యంగిదెందుకుండాల? నా నలుగుర బిడ్డాల్ని బతికిచ్చుకోకపోను." అంది గుండు తానమ్మ.

"నీయ్యవ్వ నోరు కాత్తె సంబాలించవే .... పెద్దలున్నను.... నేయవేఁ సెపుతాఁ" పెళ్ళాన్ని గదమాయించినట్టుగా అన్నాడు గుండు పోశాడు.

"ఎందే ముసల్దాన....ఎందేక్క దాన్ని ట్టేడిపి త్తవ్?"

"నానేం సెప్పినా పల్చగనవఁయతున్న .... పెద్దలని గోడు సెప్పుకున్నందుక్క గుండు సేత్తర్న మీ యిట్టం. అన్నయవేఁ సెప్పండి. నేయవేఁ సెప్పండి. సత్తె సత్తా. బతిక్కతె బతుక్కతా."

"ఏవిఁర.పోశాల్గా. ఏంర్రదిది?దొర్లింపే సెప్పుచ్చుకబాత్తర్రా!"

"మీ యిట్టవేఁ....మీరేం సెపితే అదిసు కొంట."

ఎవరూ పట్టు విడువకుండా బదులిచ్చే


మా ఖాతాదారులకు, డీలర్లకు దీపావళి శుభాకాంక్షలు!




14. నెం. 212; బి 1, నాగులకుంట రోడ్డు, నంద్యాల 15. గాంధీబొమ్మ వద్ద, మెయిన్ బజార్, నరసరావుపేట
16. అమ్మవారి శాల, రాజవీధి స్ట్రీట్, మార్కాపురం




సరికి పెదమనుషులకు తల గోకుడు పుట్టింది. ఒకరి మొహాలొకరు చూసుకొన్నారు.

కనకం బాలయ్య "ఏఁవేఁ తానిపోరీ.... కుండపెత్తనం ముసల్దాని కియ్యరాదే.... బతికినంతకాలం బతుకుతదా....ఎవురి పాపం ఆరిత ఉంటది. అతనేగనియ్యలేదని బదనాం నీకెందుకు?" అని నచ్చజెప్పాడు.

గుండు తానమ్మ టక్కున "వొచ్చిన పేరెట్లా వొచ్చింది. కుండ ఆవఁ సేతి నుంచి, నా బిచ్చాలూ, నానూ, దేవిరించాల్నా?" అంది

"యిందుట్ల దేవిఁరించటానేఁ వుందే? నువ్వు తెచ్చినయే నీకామరుగ ఉడకేత్తది సిప్పలాపోతది "

"ఆవఁ పొయ్యటవేంది? నాను కన్నపిల్లలికి నానే పోసుకోవాలి. కుండలుందేదో నా సేతి మీదంగా నానే పెట్టుకుంటే నెమ్మదుంటది గాని, కుండ నా సేతిలుంచుకుని ఊరేగటానిగ్గాదు! కన్నబిడ్డలికి పెట్టుకోకుంటే ఏ తల్లి కడుపన్నా నిండుదా? సెప్పండి. బిడ్డలు గన్నోళ్ళగే మీరంత! ఆవఁ పెడితె, ఆళ్ళు తింటే, మజ్జిన నానేంది? అమ్మా.... బువ్వే....'ని నన్నడక్కుంటే నాను తల్లి నెట్టయిత? నాకు మాత్తరం బిడ్డలికి పెట్టుకోవాలనుందదా? యింతై, ఆవఁకే కుండమీదంత కోరికుంటే,నాలుగు కడుపులు నింపాల్సిన దాన్ని నా కెంతుండాలి సెప్పండి పెద్దలు అంది గుండుతానమ్మ.

కొంత సేపటిదాకా- పెద్దలూ, పిన్నలూ నోరెత్తలేకపోయేరు. మరి కొంత సేపు ఎవరికి తోచినట్టుగా వారే చెప్పసాగేరు.

కులం మొత్తానికి ఎవారం దరీదాపు తోచినట్లయింది.కాని దాన్ని కలిపేదెట్టాగో తెల్సిరాలేదు.

"ఎవురి గోడేంటో- ముగ్గురూ సెప్పుకున్రు ... యింగ నేయం సెప్పండి.తెల్లారేట్లుంది. మోటల కెళ్ళాల." అన్నాడు సద్దుల బారిగాడు.

కనకం బాలయ్య లేచి, వాదనగాళ్ళకు సైగచేసి, లేపుకొని దూరంగా తీసుకపోయేడు.

కొంత సేపు— వాళ్ళేమి మాట్లాడుకొన్నారో, అలా ఎందుకు మాట్లాడుకొన్నారోగాని, తిరిగొచ్చి తమ తీర్పును కులంముందు మూడుముక్కల్లో వుంచారు.

వొకటిః గుండుపోశాలు తల్లిని వెళ్ళగొట్టకూడదు వేరుగా ఉంచేకూడదు,గుడిసె దాటనీయకూడదు.

రొండు-గుండు చాటమ్మ కుండ జోలీగ్గానీ. పొయికాడికిగానీ పోకూడదు. పోర్గాళ్ళని ఆడించుకుంటూ వుండాలి, పిల్లల్లో పిల్లగా, పిల్లలాగానే వుండాలి. నోరు ఏ విషయంలోనూ పారేసుకోకూడదు. గొణుక్కోకూడదు.

మూడు : గుండు తానమ్మ తెచ్చిన వెయ్యో ఉడకేసి. తన పిలలకి తనే పెట్టుకోవాల. పిల్లల్తోపాటు అత్తకీ పెట్టాల, గొణుక్కోకుండా పెట్టాలి.

పైగా—యీ యీ నిర్ణయాలు కులంచేసినయ్. ఎవరైనా కట్టడి దాటితే వంద రూపాయలు తప్పు. కులాన్ని కూసోబెడితే రెండొందలు తప్పు. అని నిర్దయగా చెప్పేరు.

"బాగు.... బాగు...." వెనుకెవరో కొందరు.

"బాగో ....బాగో....లెగండి. నీయ్యవ్వ. గిద్దెడాదలేదు. గడియపురస్తా లేదని, అట్టుంది ఎవారం...." ఇప్పటి తగువుకు తప్పేయనందునగొణుక్కొన్నరు కొంత మంది.

"మళ్ళా ఆ ముసల్ది గొణక్కామానదు. యీ కోడల్ది వూకోనూ ఊకోదు.... ఆడికి కులం తప్పు పడకా మానదు." గుండోళ్ళ గుణాలు వొడబోసిన మరికొందరు.

"లెగండిక" కనకం బాలయ్య లేస్తూ. జనం లేచేరు.

ఎవరికి తోచినట్టుగా వారు అనుకుంటో ఆవలింతలు విడుస్తో గుడిసెల మొగం పట్టేరు.

అప్పటికి తొలికోడి కూసేందుకు ఎంతో సేపు లేదు. జనం పక్కలు తిరగెయ్యకముందే అదికాస్తా కూసింది.

* * *

ఆ మనునాడు....

గుడిసెలో ఏవీఁ కాలేదు. అస్సలా రోజు గుండు చాటమ్మగానీ, తానమ్మగానీ మాట్లాడుకోనైనా మాట్లాడుకోలేదు. ఎవరూ కట్టడి మీఁరలేదు. గాని గుండు చాటమ్మకు తోచిందేవోఁ, ఏవఁనిపించిందో, తనంత తానుగా- నలుగురూ చూస్తూండగా ముత్తెలమ్మ ఎదురుగా ఉన్న చేదబావిలో దూకింది.

చూస్తున్నవారు అరుస్తూ వరుగులుతీసి తాళ్ళతో మనుషులు దిగి, చాటమ్మను బయటకు తీసేరుగాని— అప్పటికే ఆమె లౌకిక దాహాలకు అతీతంగా వెళ్ళిపోయింది.

★

